బీబీకా ఆలంకు దట్టీలు సమర్పణ

మొహర్రంను పురస్కరించుకుని పాతబస్తీలోని బీబీకా ఆలంను బీఆర్ఎస్ నాయకులు సందర్శించి దట్టీలను సమర్పించారు. మాజీ మంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎం.కె. బద్రుద్దీన్, సెట్విన్ మాజీ చైర్మన్ ఇనాయత్ అలీ బాక్రి, అర్షద్ అలీఖాన్‌లతో కలిసి వెళ్లి దట్టీలను సమర్పించారు. – అబిడ్స్, జూలై 14

మెట్టు సాయికుమార్‌కు సన్మానం

ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, బొమ్మరాజుకృష్ణమూర్తి, నవీన్ ముదిరాజ్, ధన్‌రాజ్ యాదవ్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి సన్మానించడంతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. – అబిడ్స్, జూలై 14

గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా రియాజ్

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ నూతన చైర్మన్‌గా డాక్టర్ రియాజ్ ఆదివారం అఫ్జల్ గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, పౌర గ్రంథాలయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావులతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పౌర గ్రంథాలయాల ఉద్యోగులు కలిసి రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. – సుల్తాన్‌బజార్, జూలై 14

సన్మానం

తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్నర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ నూతన చైర్మన్‌గా ఆదివారం పదవీబాధ్యతలు చేపట్టిన డాక్టర్ రియాజ్‌ను సన్మానించారు. సంఘం ప్రధాన కార్యదర్శి సోమయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, కార్యదర్శి ఆడం షఫీ తదితరులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జూలై 14

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రగతి విద్యానికేతన్‌లో నిర్వహించిన వైద్యశిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్డెన్ డ్రాగన్ కరాటే అకాడమీ ఏర్పాటు చేసిన ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లతో పాటు మెడల్స్ అంజేసి అభినందించారు. కరాటే శిక్షకులు విక్కీ, విజయ్‌కుమార్, కల్యాణ్‌గౌడ్, సంతోష్, నాగరాజుతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఆర్‌కే బాబు, సురేశ్‌గౌడ్, ధర్మేందర్, నర్సింగ్‌యాదవ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ముత్యాలమ్మ గుడిలో ఆదివారం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

గోల్నాక, జూలై 14 : ఉచిత వైద్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోరారు. ఆదివారం అగర్వాల్ సేవామంచ్, రెనోవా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో అంబర్‌పేట డివిజన్ బాపునగర్ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తో కలసి హాజరై ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో నేత్ర, దంత, ఈఎన్‌టీ విభాగాలకు సంబంధించిన పలువురు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంతో పలు దవాఖానలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి..

ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం గోల్నాకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

కరాటే విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మంత్రి పొన్నంను కలిసిన కార్పొరేటర్

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ కలిశారు. బోనాల పండుగ సందర్భంగా అంబర్‌పేట డివిజన్‌లో కొత్తగా రిజిస్టేషన్లు చేసుకున్న అమ్మవారి ఆలయాల నిర్వాహకులకు ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. – గోల్నాక, జూలై 14

చట్ట సభల్లో మున్నూరుకాపుల ప్రాతినిధ్యం పెరగాలి

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
వీహ్, మహాసభ ప్రతినిధులు

కాచిగూడ, జూలై 14: మున్నూరుకాపులు ఇతర కులాలకు ఆదర్శంగా నిలుస్తూ బీసీలకు రాజ్యాధికారం సాధించే దిశగా యత్నించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ మ్యాడం అంజయ్య హాల్లో వివాహపరిచయ వేదిక, ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పరిచయ వేదికలో 350 పైగా యువతీయువకులు పాల్గొని వివాహ సంబంధాలు కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆది శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంగళరపు లక్ష్మణ్, గంప చంద్రమోహన్, డి.జ్ఞానేశ్వర్, గోపాల రాధాకృష్ణ, కె. శ్రీనివాస్, లింగిశెట్టి హన్మంత్‌రావు, జితేందర్, కె.వినోద్‌కుమార్, ఎం. రమేశ్‌కుమార్, ఐలి శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకన్న, అనిల్‌కుమార్, సత్యేందర్, తెలంగాణలోని యువతీయువకులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదివారం గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తన కుటుంబం సభ్యులతో కలసి మర్యాద పూర్వకంగా కలిసారు. డివిజన్ లోని తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించారు. – గోల్నాక, జూలై 14

బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం రావడం ఖాయం

బీఆర్ఎస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడడు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ గురించి చర్చించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ పాల్గొన్నారు. – అబిడ్స్, జూలై 14

సంపుటిని ఆవిష్కరించిన రచయిత సలీం

వట్టి కథా సంపుటి ఆవిష్కరణ

రచయిత్రి శైలాజామిత్ర రచించిన వట్టి కథా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో రచయిత సయ్యద్ సలీం ముఖ్య అతిథిగా పాల్గొని వట్టి సంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి, లేఖిని సంస్థ అధ్యక్షురాలు విజయలక్ష్మి, శైలజామిత్ర, అలివేణి, సరస్వతి, జానకీదేవి, వీణా, కుసుమ, హవిష తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్, జూలై 14: లేఖిని రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి గుండవరపు మనుమంతరావు వేదికలో

హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ

కార్వాన్‌లోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా నామని రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం బస్తీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భాస్కర్, శశిధర్, ప్రేంచారి, క్రిష్ణ, రమేశ్‌చారి, శ్రీనివాస్, రంగాచారి, అమరేందర్, శ్రీమన్నారాయణ, రమేశ్ పాల్గొన్నారు. – కార్వాన్, జూలై 14

'నల్లకొడిసె వన్నెకాడు' పుస్తకావిష్కరణ

నల్లకొడిసె వన్నెకాడు వాడుక భాష కవిత్వమని ప్రముఖ కవి కె. శివారెడ్డి అన్నారు. కవి నాగిళ్ల రమేశ్ రచించిన 'నల్లకొడిసె వన్నెకాడు' పుస్తకావిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కవి యాకూబ్ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా కవి కె.శివారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, డా.కోయి కోటేశ్వరరావులు విచ్చేసి పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఈ కవితా సంపుటిని తన మిత్రుడు జబ్బు వెంకటేశ్‌కు అంకితం ఇచ్చారు. పల్లి పట్టు నాగరాజు, వనపాకల దిలీప్, తగుళ్ల గోపాల్,పేర్ల రాము, గుర్రాల అనూష తదితరులు పాల్గొన్నారు. – రవీంద్రభారతి,జూలై14

నింబోలిఅడ్డా ఎస్సీ హాస్టల్‌ను తక్షణమే రీ ఓపెన్ చేయాలి

ఎస్సీ హాస్టల్ వద్ద నిరసన తెలుపుతున్న సమితి ప్రతినిధులు

కాచిగూడ, జూలై 14: ఐదు సంవత్సరాలుగా మూతపడిన నింబోలిఅడ్డాలోని ఎస్సీ హాస్టల్‌ను తక్షణమే రీ ఓపెన్ చేయాలని కాచిగూడ హాస్టల్ రీ ఓపెన్ పోరాట సమితి ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సమితి ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాస్టల్‌ను సందర్శించి, నిరసన తెలిపారు.కాచిగూడ హాస్టల్ పూర్వ విద్యార్థి డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాట్లాడుతూ.. హాస్టల్ మూసివేయడంతో షెడ్యూల్ కులాల విద్యార్థులు విద్యకు దూరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే హాస్టల్‌ను రీ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశాడు. గిరి, బొమ్మెర రామ్‌మూర్తి, సంగమేశ్వర్, కిరణ్, చారి, జగదీశ్, రాము, గోవింద్, గణేశ్, రమేశ్, నవీన్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని హిమయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన 36 మంది కరాటే విద్యార్థులకు ఆదివారం కరాటే బెల్ట్‌లను కార్పొరేటర్ ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..కరాటే నేర్చుకుంటే ఆత్మ స్థైర్యంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు జీఎస్ గోపాల్‌రెడ్డి, మాస్టర్లు కరీం, అమృతరెడ్డి, ఘనసంతోషిని, రంజిత్ సింగ్, శివ, అనగ, షైనీ పాల్గొన్నారు. – కాచిగూడ,జూలై 14

ఫీజు రీయింబర్స్‌మెంట్‌బకాయిలను చెల్లించాలి

తెలంగాణలో పనిచేస్తున్న పీజీ డాక్టర్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఆదివారం మినిస్టర్ కార్యాలయంలో 2020 పీజీ డాక్టర్లతో జాతీయ ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పీజీ డాక్టర్లు అక్షిత గారదాస్, వైశ్యాలి, అనిల్ కుమార్, రాజేశ్, శ్యాంకుమార్‌గౌడ్, మహేశ్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, జూలై 14

రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

దత్తాత్రేయ కాలనీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం దత్తాత్రేయ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కాలనీ సమస్యలను వివరించారు. ఆసిఫ్‌నగర్–జిర్రా రోడ్డు వెడల్పు, కాలనీలో సీవరేజీ, పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలంటూ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షుడు బస్వయ్య, ఉపాధ్యక్షుడు పోకల్‌కార్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జలగం మహేశ్, కోశాధికారి సీహెచ్ ప్రతాప్, ఎం. కృష్ణ, కె. సిద్దార్థ్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, జూలై 14

ధూల్‌పేట్‌లో బగీచే ఉత్సవాలు..

కార్వాన్, జూలై 14 : ఆషాఢ మాస ఉత్సవాలలో భాగంగా ధూల్‌పేట్‌లో ప్రతి యేటా లోధ్ క్షత్రియ సమాజ్ అధ్వర్యంలో నిర్వహించే భగీచే ఉత్సవాలను ఆదివారం రాత్రి గంగాబౌలిలోని రాణి అవంతి బాయి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోధ్ సమాజ్ అధ్వర్యంలో ఆషాడ మాసంలో ఘనంగా బగీచే ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

తొట్టెలకు పూజలు..

సబ్జీమండీలోని గంగపుత్ర సంఘం అధ్వర్యంలో గోల్కొండ ఎల్లమ్మకు సమర్పించే తొట్టెలకు టప్పా మైసమ్మ ఆలయం ప్రతినిధులు అమ్మవారి తొట్టెలకు సాకలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. – కార్వాన్, జూలై 14

మాసాబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్‌గా పరశురాం

మెహిదీపట్నం, జూలై 14: ప్రజలకు శాంతి, భద్రతలు అందించడానికి నిరంతరం కృషి చేస్తానని మాసాబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సి.పరశురాం అన్నారు. ఆదివారం మాసాబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా సి.పరశురాం పదవీబాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ.. మాసాబ్‌ట్యాంక్, ఫస్ట్‌లాన్సర్, చింతల్‌బస్తీ, విజయ్‌నగర్ కాలనీ, శాంతినగర్ తదితర ప్రాంతాలలో ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండేలా చూస్తానని అన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

సబ్జీమండీలోని బోనాలకు హాజరై తన కార్యాలయానికి విచ్చేసిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డిని జియాగుడా బీజేపీ కార్పొరేటర్ బోయిని దర్శన్ సన్మానించారు. మహిపాల్‌రెడ్డి, జుగల్ కిశోర్, మనీశ్ జైన్, మురళి, ఆనంద్, సంతోష్, రాజా ఉన్నారు. – కార్వాన్, జూలై 14

నిత్యశ్రీకి ప్రశంసలు

నాట్యగురువు పసుమర్తి రామలింగ శాస్త్రి శిష్యురాలు నిత్యశ్రీ శాస్త్రీయ నృత్యం భరతనాట్య అరంగేట్రం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం నయనానందకరంగా సాగింది. అతిథులు ఉదయ్‌శంకర్, పి.మాధవి, స్వాతి సోమనాథ్, బి. సుధీర్ రావు ల ప్రశంసలు నిత్యశ్రీ అందుకుంది. – తెలుగు యూనివర్సిటీ

శాకాంబరిదేవిగా మహంకాళి అమ్మవారు

అంబర్‌పేట, జూలై 14 : అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో ఆషాఢ బోనాలలో భాగంగా ఆదివారం అంబర్‌పేట మహంకాళి అమ్మవారు శాకాంబరిదేవిగా దర్శనమిచ్చారు. ఈ పూజ కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పంజాల చంద్రశేఖర్, ఈ.శ్రీనివాస్, ఇ.కిశోర్, ఇ.రవికిరణ్, కె.సురేందర్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతి, సాంబశివగౌడ్, బి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిదేవిగా దర్శనమిచ్చిన అంబర్‌పేట మహంకాళి అమ్మవారు

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేశ్ తదితరులు

నాంపల్లి కోర్టులో బోనాలు..

అమ్మవారికి బోనం సమర్పిస్తున్న న్యాయవాదులు

నాంపల్లి కోర్టులు (నమస్తే తెలంగాణ) : నాంపల్లి కోర్టులో బోనాల ఉత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి బోనంతో ఊరేగింపుగా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు అలరించాయి. మహిళాన్యాయవాదులు జోగినితో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ నేతృత్వంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు జితేందర్‌రెడ్డి, బి.కొండారెడ్డి, సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉస్మానియా దవాఖానలో..

ఉస్మానియా దవాఖానలో అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు తరలిన భక్తులు

సుల్తాన్‌బజార్ : తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉస్మానియా దవాఖానలో బోనాల వేడుకలు జరిగాయి. ఆదివారం యూనియన్ ఉస్మానియా యూనిట్ ప్రతినిధులు కమల్ సింగ్, జి.బాబు, వేణుగోపాల్, సాయికృష్ణ, సునీల్‌కుమార్, సురేందర్, బీఆర్ కుమార్, మహేశ్ కుమార్, జి.రాఖేశ్, కె. నర్సింగ్‌రావు, శ్రీకాంత్, సంతోష్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం పాత భవనంలోని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు సుజాత, చంద్రకళ, లావణ్య, శ్వేత, దవాఖాన వైద్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోల్కొండ ఎల్లమ్మకు మూడో బోనం ..

గోల్కొండ ఎల్లమ్మకు తొట్టెలు, బోనం ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న గంగపుత్ర సంఘం ప్రతినిధులు

కార్వాన్ : కార్వాన్ సబ్జీమండీలోని గంగపుత్ర సంఘం అధ్వర్యంలో గోల్కొండ ఎల్లమ్మకు 3వ బోనం సమర్పించారు. ఈ ఏడాదితో 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం దుర్గానగర్‌లోని కనకదుర్గా అమ్మవారి ఆలయం నుంచి తొట్టెల ఊరేగింపును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సి. మహేందర్, గంగపుత్ర సంఘం ఆధ్యక్షుడు ఆనందేశి వేణుబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లె వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, నల్ల పోచమ్మ, మహంకాళి దేవాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపునకు ఘన స్వాగతం..

లంగర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద పూజలు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యుడు జి. రాకేశ్

మెహిదీపట్నం : తొట్టెల ఊరేగింపునకు లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి మార్కెట్, చెరువు కట్టలపై ఏర్పాటు చేసిన వివిధ సంఘాల వేదికల వద్ద ఘనంగా స్వాగతం పలికారు. లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద గౌడ సంఘం సభ్యులు కల్లుసాక వేసి స్వాగతం పలికారు. అదే విధంగా గోల్కొండ కోటలో భక్తులకు తాగు నీటి జలమండలి అధికారులు కౌంటర్లు ఏర్పాటుచేసి అందించారు.

గోల్కొండలో భక్తులకు నీటి పంపిణీ చేస్తున్న నర్సింగ్‌రావు

అమ్మవారికి బోనాల సమర్పణ..

గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సబ్జీమండిలోని గంగపుత్ర సంఘం బస్తీ వాసులు బోనాలతో ఊరేగింపుకు గోల్కొండకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. – అబిడ్స్, జూలై 14

కార్వాన్ బోనాల సమీక్షా సమావేశం

దర్బార్ మైసమ్మ ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

కార్వాన్, జూలై 14 : కార్వాన్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అమర్ సింగ్ తెలిపారు. ఈ నెల 28న కార్వాన్‌లో నిర్వహించే బోనాల ఏర్పాట్ల పై ఆయన ఆదివారం ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. జూలై 21 నుంచి అమ్మవారి ఘటం ఊరేగింపు, 27న తొట్టెల ఆగమనం, దర్బార్ మై సమ్మ ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, 29న రంగం, గావు, బలిగంప కార్యక్రమాలు ఉంటాయని, వివిధ బస్తీల ఆలయాల నుంచి అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు అదే రోజు ఆలయ కమిటీ తరపున ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. దేవర రాజేశ్వర్, మల్లె భిక్షపతి, విద్యా సాగర్, మిత్ర క్రిష్ణ, బంగారి ప్రకాశ్, చైతన్య సింగ్ పాల్గొన్నారు.

రాంనగర్‌లో ఐవీఎఫ్ కార్యాలయం ప్రారంభం

ఐవీఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీనివాస్‌గుప్త

ముషీరాబాద్, జూలై 14: రాంనగర్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యాలయాన్ని ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా వైశ్యులను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా వైశ్య ఫెడరేషన్ కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ఐవీఎఫ్ తరపున పేదలకు చేయూత నందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పదివేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఐవీఎఫ్ నేతలు పబ్బ చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, రాజశేఖర్‌గుప్త, నీలా శ్రీధర్, రవికుమార్, పాండయ్య, శ్రీనివాస్, సతీశ్, శ్రీకాంత్, ప్రభాకర్, నియోజకవర్గం అధ్యక్షుడు కాల్వ వీరేందర్ గుప్త, మంజుల, సితార తదితరులు పాల్గొన్నారు.